క్లుప్తంగా

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

సూళ్లూరుపేట రూరల్: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. మండలంలోని కటపట్ర సచివాలయం పరిధిలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యాక్రమం నిర్వహించారు. దామరాయి గ్రామంలో ఆర్వో తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించారు. ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రమీలారాణి, నేతలు జెట్టవేను, చిలక యుగంధర్ పాల్గొన్నారు.

వెండి కిరీటం బహూకరణ


వెండి కిరీటం సమర్పిస్తున్న దాతలు

వెంకటగిరి: వెంకటగిరి పోలేరమ్మకు ఒంగోలుకు చెందిన దాత వెంకటసుబ్బానాయుడు, గీత దంపతులు శనివారం ఆలయంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి వెండి కిరీటం బహూకరించారు. కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు శ్రీనివాసులు, సుమతి, వెంకటేశ్వర్లు, లీలావతి, హరనాథ్, సుజాత, సుబ్బారావు, లక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు మోహన్, విజయ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ


పీహెచ్‌సీలో రికార్డులను తనిఖీ చేస్తున్న శ్రీహరి

దొరవారిసత్రం: దొరవారిసత్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌ఓ శ్రీహరి శనివారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీ సిబ్బంది తీరు బాగాలేదని మండిపడ్డారు. తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎటువంటి సమాచారం లేకుండా వైద్యాధికారి ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించగా సిబ్బంది నుంచి సమాధానం రాకపోవడంతో వైద్యాధికారికి గైర్హాజర్ వేసినట్లు డీఎంహెచ్‌ఓ తెలిపారు. డాక్టర్ పళనిరాజ్ పాల్గొన్నారు.

రూ.50 వేల విరాళం


విరాళం అందజేస్తున దాతలు

రాపూరు: పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదాన పథకానికి శనివారం నెల్లూరుకు చెందిన వసంతరావు, ధర్మపత్ని కల్పవల్లి రూ.50 వేల నగదు విరాళంగా అందించినట్లు ఆలయ ఈఓ జనార్దన్‌రెడ్డి తెలిపారు.

వెందోడులో రైళ్లు ఆపాలని వినతి


డీఆర్‌ఎంకు వినతి పత్రం అందజేస్తున్న నేతలు

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): బాలాయపల్లి మండలం వెందోడు(జయంపు) రైల్వేస్టేషన్‌లో రైళ్లను ఆపాలంటూ సౌత్ సెంట్రల్ రైల్వే డీఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డికి బాలాయపల్లి ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, జయంపు పీఏసీఎస్ అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి, వెందోటి మధుసూదన్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. రైల్వేస్టేషన్‌ల పరిశీలనలో భాగంగా శనివారం జయంపు రైల్వేస్టేషన్‌కు వచ్చిన డీఆర్‌ఎంను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. స్పందించిన డీఆర్‌ఎం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నేతలు సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

రైల్వే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

– డీఆర్‌ఎం వెంకటరమణారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌ఎం

బాలాయపల్లి (శ్రీకాళహస్తి): వర్షాకాలంలో రైల్వేట్రాక్‌పై ముళ్ల చెట్లు, చెత్త లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత రైల్వే సిబ్బందిపై ఉందని గుంతకల్లు డివిజన్ డీఆర్‌ఎం కే.వెంకటరమణారెడ్డి తెలిపారు. శనివారం జయంపు గ్రామంలో ఉన్న వెందోడు రైల్వేస్టేషన్‌లో రైల్వే సిబ్బందితో ప్రమాదాలపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మీరు ఏ ట్రాక్‌పై పనులు చేస్తున్నారో పూర్తి వివరాలు స్టేషన్ మాస్టర్ వద్ద ఉండాలని చెప్పారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని రైల్వేస్టేషన్ చుట్టుపక్కల సైడ్ డ్రైనేజీలు, రైల్వే ట్రాక్ డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రైల్వే అధికారులు, ఆర్పీఎఫ్ సీఐ మునీంద్ర పాల్గొన్నారు.


ఎస్వీబీసీ చైర్మన్ సాయికృష్ణ యాచేంద్రతో కలిసి కేక్‌కట్ చేస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి


అర్బన్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య


కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ మేరిగకు తినిపిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

మరచిపోలేని మహనీయుడు వైఎస్

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి
- వాడవాడలా వైఎస్సార్ జయంతి

వెంకటగిరి: ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మరచిపోలేని మహనీయుడు దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అని తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలియజేశారు. వైఎస్సార్ 74వ జయంతి సందర్భంగా ఆయన ముందుగా తహసీల్దార్ కార్యాలయం సెంటర్‌లో ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ సాయికృష్ణతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. బాలసదన్‌లో అనాథ చిన్నారులతో కలిసి నేదురుమల్లి కేక్ కట్‌చేసి చిన్నారులకు పంచిపెట్టి, వారికి దుప్పట్లు, వాటర్‌బాటిళ్లు అందజేశారు. అంతకుముందు నేదురుమల్లి నివాసంలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచారవిభాగం అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, పట్టణ కన్వీనర్ ఢిల్లీబాబు, చెలికం శంకరరెడ్డి, నేతలు పులిప్రసాద్‌రెడ్డి, బండి రమేష్‌రెడ్డి, చిట్టేటి హరికృష్ణ, కామాక్షి, బండి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కలిమిలి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక త్రిభువనిసెంటర్ వైఎస్సార్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వెంకటగిరి ఎంపీపీ టి.తనూజారెడ్డి, కౌన్సిలర్ ఆరిశంకరయ్య, ధనియాల రాధమ్మ నివాళులర్పించారు.

గూడూరురూరల్: చెన్నూరులోని కాపువీధిలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. నేతలు షేక్ రఫీ, కందలి మురళీరెడ్డి, అల్లూరు పిచ్చిరెడ్డి, చెన్నూరు విజయ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కోట మండలంలో..

కోట: కోట క్రాస్‌రోడ్డులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, ఉపసర్పంచ్ గాది భాస్కర్, సాయిప్రసాద్‌రెడ్డి, జగదీష్, ఇస్మాయిల్ పాల్గొన్నారు. కేసవరంలో నేతలు గురుస్వామి, ప్రసాద్, రఘురామయ్య నివాళులర్పించారు. ఊనుగుంటపాళెంలో ఎంపీపీ అంజమ్మ, సర్పంచ్ చెంగయ్య, జెడ్పీటీసీ కోటయ్య, నాగూర్, మస్తానయ్య నివాళులర్పించారు.

తడలో..

తడ: ఎంపీపీ కె.రఘురెడ్డి ఆధ్వర్యంలో తడలోని బీఎల్ పాడు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. బి.జయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తడ బజారులో పేదలకు బిరియానీ పంచి పెట్టారు. డీసీఎంఎస్ డైరెక్టర్ గండవరం సురేష్‌రెడ్డి, నేతలు టీ కోదండం, మునిరత్నంరెడ్డి, కె.ఆర్ముగం, కె.మురుగన్, కె.శేఖర్‌బాబు, ఉచ్చూరు మునుస్వామిరెడ్డి, శశికుమార్, నత్తం శ్రీనివాసులు, రమేష్, అఫ్రిది, శివకుమార్, మణి, సుబ్బారావు పాలొన్నారు.

ప్రజాసంక్షేమం కోసం తపించే వ్యక్తి వైఎస్

నాయుడుపేటటౌన్: ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరితపించే వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. వైఎస్సార్ జయంతి పురస్కరించుకుని శనివారం పట్టణంలో నాయకులతో కలిసి పలు సంక్షేమ కార్యాక్రమాల్లో ఎమ్మెల్యే కిలివేటి పాల్గొని మాట్లాడారు. ముందుగా పాత బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ జయంతి, రైతు దినోత్సవం పురస్కరించుకుని రైతులు, అన్ని వర్గాల వారు ఇంటి పండుగలా జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. తండ్రికి దగ్గ తనయుడుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తున్నారన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ ధనలక్ష్మి వైస్ చైర్మన్‌లు రఫీ, వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ క్లినిక్‌లు ప్రారంభం..

పట్టణంలోని శ్రీకాళహస్తి బైపాస్ రోడ్డు వద్ద ఎల్‌ఏ సాగరం అర్బన్ హెల్త్ క్లినిక్, పాత రెవెన్యూ కార్యాలయం సమీపంలో తుమ్మూరు అర్బన్ హెల్త్ క్లినిక్‌లను ఎమ్మెల్యే ప్రారంభించారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీహరి, డీపీఎంఓ డాక్టర్ శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ టి.జనార్దన్‌రెడ్డి, నేతలు కామిరెడ్డి రాజారెడ్డి, కె. మాధవరెడ్డి, ఓ. కిషోర్ యాదవ్, పి.హరినాథ్‌రెడ్డి, ఎన్‌సీఆర్, గోపాల్‌రెడ్డి, ఎం సోమశేఖర్‌రెడ్డి, కె.చెంచయ్య, జి.సిద్ధయ్య, ఈ రత్నశ్రీ పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: ఆర్మేనిపాడులో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, జెడ్పీటీసీ సభ్యుడు రవీంద్రరాజు నివాళులర్పించారు. ఓజిలిలో సర్పంచ్ గోవిందయ్య, ఉప సర్పంచ్ సుబ్బరావు యాదవ్, కర్రబల్లవోలులో సర్పంచ్ సురేష్‌రెడ్డి, గుర్రంకొండలో మోహన్‌రాజు నివాళులర్పించారు.

సైదాపురంలో..

సైదాపురం: స్థానిక బస్టాండ్‌లో వైఎస్ విగ్రహానికి నేతలు నివాళులర్పించారు. జేసీఎస్ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్, సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, సర్పంచ్ శారద, ఉపసర్పంచ్ శివకుమార్, నేతలు నలమారు రాంగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులురాజు, సుధీర్, అనిల్, రమేష్, మల్లారపు పెంచలయ్య, రాఘవులు పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: స్థానిక గ్రంథాలయం వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి నేతలు నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్రరైతు సంఘ కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, సర్పంచ్ జయమ్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు,ఎంపీటీసీ సభ్యులు పెంచలరెడ్డి, బుజ్జిరెడ్డి, నాయకులు వెంకటరమణారెడ్డి, డాక్టర్ ఖాదర్‌బాషా, శశిరెడ్డి, పిచ్చిరెడ్డి, వరబాబు పాల్గొన్నారు.

వెంకటగిరిలో..

వెంకటగిరిరూరల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీపీ తంబిరెడ్డి తనూజారెడ్డి, వైస్ ఎంపీపీ భూపతి సుధాకర్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మస్తాన్, వెంకటగిరి పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటరత్నంరాజు, నేతలు శివారెడ్డి, సిద్ధవరం కుమార్, రాజేంద్ర, రాజేంద్ర, కోటి, శంకరయ్య పాల్గొన్నారు.

చిట్టమూరులో..

వాకాడు(చిట్టమూరు): చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కొత్తగుంట వైఎస్సార్ విగ్రహం నివాళులర్పించారు.జెడ్పీటీసీ సీహెచ్ వెంకటయ్య, వైస్ ఎంపీపీ వెంకటరమణయ్య, కస్తూర్‌రెడ్డి, రాజారెడ్డి, లోకేష్ రెడ్డి, జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: స్థానిక ఏఎంసీ కార్యాలయంలో పీఏసీఎస్ అధ్యక్షుడు కె.దామోదర్‌రెడ్డి, మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. వాకాడు ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు.

పుదూరులో..

నాయుడుపేట: పుదూరులో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి అంజలి ఘటించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు. మేనకూరు గ్రామంలో జిల్లా అధికారి ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి నివాళులర్పించారు. ఎంపీపీ ధనలక్ష్మి, నేతలు గురుమూర్తి, వి.సుధాకర్‌రెడ్డి, టి.బలరామిరెడ్డి, గురుమూర్తి, ఏ శ్రీనివాసులు, కరుణాకర్‌రెడ్డి, విజయులురెడ్డి, వెంకటేశ్వర్లు, రవీంద్ర, రఘు, రమణయ్య, వెంకటరమణయ్య, సర్పంచ్ సుమతి, ఎంపీటీసీ కంచి దయానందం పాల్గొన్నారు.

దొరవారిసత్రం: దొరవారిసత్రంలో వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే కిలివేటి నివాళర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. డీవీ సత్రం పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నెలబల్లిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, మండల కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి, వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, సురేష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మునస్వామినాయుడు, రమేష్‌రెడ్డి, రామచంద్రయ్యనాయుడు, రాజగోపాల్, ప్రసాద్‌నాయుడు, బాబునాయుడు పాల్గొన్నారు.:

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): నిడిగల్లు గ్రామంలోని వైఎస్సార్ విగ్రమానికి నివాళులర్పించారు. నిడిగల్లు సొసైటీ అధ్యక్షుడు రంగనాథం,సర్పంచ్ గోపికృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వేళ్ల సురేంద్ర, నేత కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: కోట క్రాస్ రోడ్డు ప్రాంతంలోని వైఎస్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అన్నంరెడ్డి పరంధామరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అబిమానులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ముత్యాలపాడులోని ఏఎంసీ కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఏఎంసీ చైర్ పర్సన్ ఓడూరు యమునమ్మ, కందలూరు మదన్‌కుమార్ రెడ్డి, ఇసనాక జయశేఖరరెడ్డి పాల్గొన్నారు.

కలువాయిలో..

కలువాయి: జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు పంగా పెంచలనరసారెడ్డి, పార్టీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు.

200 మందికి చీరల పంపిణీ..

గూడూరురూరల్: స్థానిక బత్తిని విజయకుమార్ వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. అనంతరం 200 మంది మహిళలకు ఎమ్మెల్యే వరప్రసాద్ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు యల్లసిరి గోపాల్‌రెడ్డి, కోడూరు కల్పలత, మీరారెడ్డి, బత్తిని విజయకుమార్, పట్టణ, రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, అధికార ప్రతినిధి నాశిన నాగులు, వైస్ ఎంపీపీ మెడనూలు శ్రీనివాసులురెడ్డి, కృష్ణయ్య, శీనయ్య, బట్టా గోపీయాదవ్ పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరురూరల్: పట్టణంలోని బనిగీసాహెబ్‌పేట ప్రాంతంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్‌పర్సన్ పానకా దేవసేనమ్మ, సీఈసీ సభ్యులు యల్లసిరి గోపాల్‌రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. అనంతరం టవర్‌క్లాక్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, నేతలు కోడూరు మీరారెడ్డి, సతీష్‌రెడ్డి, బత్తిని విజయకుమార్, శ్రీనివాసులు, తూపిలి లక్ష్మి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు మాకాని వెంకటేశ్వర్లు, ఎన్.వి.రమణయ్య, విజిలెన్స్ కమిటీ సభ్యులు ప్రభాకర్ పాల్గొన్నారు.


చెన్నూరు కాపువీధిలో..


కోట క్రాస్ రోడ్‌లో..


బీఎల్ పాడులో..


ఓజిలిలో..


సైదాపురంలో..


నిడిగల్లులో..


రాపూరులో..


వెంకటగిరిలో..


చిట్టమూరులో..


వాకాడులో..


పుదూరులో..

సమస్యలు వింటూ.. సంక్షేమాన్ని వివరిస్తూ

- గడప గడపకు మన ప్రభుత్వంలో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి


సమస్యలు తెలుసుకుంటున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: వైఎస్సార్‌సీపీ నాలుగేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ.. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి శనివారం పట్టణంలోని 9వ వార్డు ఉపాధ్యాయనగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ కందాటి కల్యాణి, రాజారెడ్డి, తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శేతురాశి బాలయ్య, పట్టణ కన్వీనర్ ఢిల్లీబాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు ధనియాల రాధమ్మ, కౌన్సిలర్‌లు వహీదా, ఎంఏ నారాయణ, జానకిరామయ్య, నేతలు దశరథరామిరెడ్డి, వి. కృష్ణయ్య, రామసుబ్బారెడ్డి, జలగం కామాక్షి పాల్గొన్నారు.

ప్రతి ఇంట సంక్షేమ కాంతులు

సైదాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట సంతోషం కనిపిస్తోందని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సైదాపురంలోని గోకులబృందావనం, షామైన్, ఎస్సీకాలనీ, దాడిశెట్టిపల్లి, మొలకలపూండ్ల, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శ్రీసిద్ధలయ్య కోనను రామ్‌కుమార్‌రెడ్డి దర్శించుకున్నారు. రహదారి అభివృద్ధికి రూ.50లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. జేసీఎస్ కన్వీనర్ రవికుమార్ సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, సర్పంచ్‌లు రమాదేవి, శారద, ఎంపీటీసీ పద్మ, నేతలు వరదబండి ప్రభాకర్‌రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, కూకటి వెంకటేశ్వర్లు, అమ్మిటి సతీష్‌చ ఎం. కోటేశ్వరరావు, కూకటి రమణయ్య, అన్నంగి వెంకయ్య, ఏ. కోటయ్య, బి శివ, పి. వెంకటేశ్వర్లు, కూకటి రమణయ్య, సాంబయ్య, సుధీర్, ఉపసర్పంచ్ శివకుమార్, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం


శ్రుతికి నగదు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

ఓజిలి: కారూరు గ్రామంలో ఇంటర్ విద్యార్థి గోకర్ణం శ్రుతికి అత్తివరం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత పాల్చూరు పెద్దచెంగయ్య, చల్లా శ్రీధర్‌రెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం శనివారం అందజేశారు. ఇటీవల ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శ్రుతి ఇంటికి వెళ్లారు. ఇంటర్‌లో 987 మార్కులు సాధించానని, ఆర్థికసాయం చేయాలని ఎమ్మెల్యేను వేడుకుంది. దీంతో స్పందించిన స్థానిక పాల్చూరు అమరేంద్రయాదవ్ రూ.10 వేలు నగదును అందజేశారు. అర్థమాల రవీంద్రబాబు, దందోలు సాయి, ఇనుగుంట శ్రీహరి, ప్రసాద్, బడుగు ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం ఎక్కి ఆత్మహత్యాయత్నం

సైదాపురం: తల్లిదండ్రులను భయపెట్టేందుకు ఓ యువకుడు మద్యం మత్తులో విద్యుత్ స్తంభం ఎక్కి ఆత్మహత్యకు ప్రయత్నించారు. స్థానికులు వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేయమని సమాచారం ఇవ్వడంతో యువకుడు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. సైదాపురంలోని ఎస్టీ కాలనీకి చెందిన పేరుబోయిన ప్రవీణ్ (20) తరచూ మద్యం తాగి ఇంట్లో తల్లిదండ్రులతో గొడవపడేవాడు. శనివారం మద్యం తాగి ఇంటి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఎక్కే ప్రయత్నం చేశాడు. స్థానికులు సమీపంలోని బిల్డింగ్ వద్దకు చేరుకుని కర్ర సహాయంతో యువకుడిని పూర్తిగా స్తంభం ఎక్కకుండా అడ్డుకున్నారు. స్థానికులు సబ్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో స్థానికులు ఆ యువకుడిని దించేశారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి


మొక్కలు నాటుతున్న సభ్యులు

పెళ్లకూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని శనివారం తాళ్వాయిపాడు గ్రామంలో రాష్ట్ర జీవ వైవిధ్యమండలి సహకారంతో బాలజ్యోతి రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు. గ్రామంలోని సచివాలయ ప్రాంగణం, పాఠశాల ప్రాంగణాల్లో మొక్కలు నాటించి కంచె ఏర్పాటు చేశారు. సర్పంచ్ కల్పన, ఏపీఓ దయానంద్, బీఆర్‌డీఎస్ సంస్థ కార్యదర్శి చంద్రశేఖర్, బాలసుబ్రమణ్యం, వీరకుమార్ పాల్గొన్నారు.

వైఎస్ కుటుంబానికి రైతు సేవంటే ప్రీతి


ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

తడ: రైతులు, వ్యవసాయం అంటే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ఎంతో ప్రీతి అని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. కొండూరు పంచాయతీ పరిధిలోని ఏఎంసీ కార్యాలయం ఆవరణలో ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ భవనాన్ని శనివారం సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కిలివేటి మాట్లాడుతూ ల్యాబ్‌ను వైఎస్ జయంతి రోజున ప్రారంభించే అవకాశం నాకు దక్కడం సంతోషంగా ఉందన్నారు. తహసీల్దార్ కె. జయజయరావు, అగ్రి ఏడీఏ జి.అనిత, వెటర్నరీ ఏడీ వరలక్ష్మి, ఏఎంసీ సెక్రటరీ రామమ్మ, ఏఓలు జ్యోతిర్మయి, కవిత, డీసీఎంఎస్ డైరెక్టర్ గండవరం సురేష్‌రెడ్డి, ఎంపీపీలు కే రఘురెడ్డి, ఏ అనిల్‌రెడ్డి, ఎంవీ కృష్ణారెడ్డి, జిల్లా ఏఏబీ సభ్యులు మునీష్‌రెడ్డి, డీవీ సత్రం జెడ్పీటీసీ రమేష్, నేతలు రమేష్‌రెడ్డి, ఎం.దేవేందర్‌రెడ్డి, చిలకా యుగంధర్, పురుషోత్తం, మునిరత్నంరెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం పెంచాలి


రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ చంద్రముని

ఓజిలి: సాగరమాల రోడ్డుకుగాను భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని పెంచాలని కురుగొండ గ్రామానికి చెందిన రైతులు అన్నారు. ఈ మేరకు ఓజిలి రెవెన్యూ కార్యాలయంలో ఆర్డీఓ చంద్రమునికి శనివారం రైతులు వినతిపత్రం అందజేశారు. ఆర్డీఓ మాట్లాడుతూ కురుగొండ గ్రామంలో కృష్ణపట్నం పోర్టు నుంచి బెంగళూరుకు సాగరమాల రోడ్డు వెళ్తుందన్నారు. గ్రామంలో 46 మంది రైతులకు చెందిన 42.7 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు. భూమిని కోల్పోయిన రైతుకు ఒక్కో ఎకరానికి ప్రభుత్వం రూ.7.20 లక్షలు నష్టపరిహారం అంచనా వేసిందని, 42 మంది రైతులకు రూ.2.50 కోట్లు నగదు మంజూరైందన్నారు. రైతులు మాట్లాడుతూ గ్రామంలో ఒక్కో ఎకరం రూ.12లక్షలు విలువ చేస్తుందని ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహారంతో తాము నష్టపోతున్నామని రైతులు ఆర్డీఓకు విన్నవించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో రైతులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. తహసీల్దార్ శివరామసుబ్బయ్య, వీఆర్వో మస్తానయ్య పాల్గొన్నారు.

పరామర్శ

నాయుడుపేటటౌన్: ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శనివారం వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డిని పరామర్శించారు. ఇటీవల రమణారెడ్డి, ఆయన సతీమణి రెడ్డి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ కట్టా సురేఖరెడ్డి చెన్నై నుంచి కారులో వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో స్వల్పగాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. దీంతో పట్టణంలోని రమణారెడ్డి నివాసానికి ఎమ్మెల్యే శనివారం వెళ్లి పరామర్శించారు.